
మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
కావలెను
'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.
కావలసిన ప్రాంతాలు :
కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు
జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలలో స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076


మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
బుధవారం | 20 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 9





ఉత్కంఠను రేపుతోన్న సింగరేణిలో గుర్తింపు సంఘ ఎన్నికలు

22న డిప్యూటీ రీజినల్ లేబర్ కమిషనర్ వద్ద తేలనున్న వ్యవహారం

# ఊ అంటారా....? ఊహూ అంటారా..?

మంచిర్యాల, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): మినీ అసెంబ్లీ ఎన్నికలు అనబడే గుర్తింపు సంఘం ఎన్నికలు సింగరేణిలో అసలు జరుగుతాయా..? వాయిదా పడుతాయా..? అనే విషయం ఉత్కంఠను రేపుతోంది. ప్రస్తుతం సింగరేణి కార్మికుల్లో ఒకవైపు ఎన్నికల పోటీలో నిలబడే కార్మిక సంఘాలతో పాటు వాటి అనుబంధ రాజకీయ పార్టీల్లో మరోవైపు తీవ్ర ఉచ్చుకతను పెంచుతోంది. సింగరేణిలో ఎన్నికల నిర్వహణ పై ఈ నెల 22న డిప్యూటీ రీజినల్ లేబర్ కమిషనర్, ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ దగ్గర జరుగబోయే సమావేశంలో ఎన్నికల అధికారి తీసుకునే నిర్ణయం పైనే ఆశావహులు అందరిలో టెన్షన్ లాంటి హీట్ ను పెంచుతోంది. డిప్యూటీ రీజినల్ లేబర్ కమిషనర్, ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ దగ్గర ఎన్నికల అధికారి దగ్గర గుర్తింపు పొందిన 14 కార్మిక సంఘాలతో సమావేశం జరుగనుంది. ఒకసారి పూర్వాపరాలను పరిశీలిస్తే , సింగరేణిలో 1998 సెప్టెంబర్ 9వ తేదీన మొదటి సారి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి. లక్షా ఎనిమిది వేల 212 మంది కార్మికులు ఎన్నికల్లో ఓటువేశారు. కమూనిస్ట్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గుర్తింపు సంఘంగా మొదటిసారి గెలుపొందింది. అప్పుడు ఉన్న తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగరేణిలో కుప్పలు తెప్పలుగా ఉన్న యూనియన్ ల కారణంగా సింగరేణి లో ఎదురవుతున్న సమస్యలను, చీటికి మాటికి జరుగుతున్న మెరుపు సమ్మెల మిగతా 2లో..

## అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్లు నేరవేర్చాలి
- మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు

8లో



## ఓటరు అవగాహన ర్యాలీలో విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొనాలి

### కరీంనగర్ కలెక్టర్ గోపి

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 19 ( మనం న్యూస్): ఓటర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న సైకిల్, బైక్ ర్యాలీల్లో పెద్ద సంఖ్యలో యువత, విద్యార్థులు, ఉద్యోగులు, సైక్లింగ్ సంఘాలు పాల్గొనాలని కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఓటరు అవగాహన ర్యాలీకి సంబంధించిన పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటర్ అవగాహన కార్యక్రమంలో ఉదయం 6 గంటలకు అంబేద్కర్ స్టేడియం నుండి కలెక్టరేట్ , కమాన్ హౌసింగ్, బోర్డు కాలనీ మీదుగా కేబుల్ బ్రిడ్జ వరకు అనంతరం అంబేద్కర్ స్టేడియం వరకు సైకిల్, బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సైకిల్ ర్యాలీలో భారీ సంఖ్యలో విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, సైక్లింగ్ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి రవీందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి రాజ వీరు, జిల్లా టూరిజం శాఖ అధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఊ అంటారా...? ఊహూ అంటారా..?

మొదటి పేజీ తరువాయి..

వల్ల జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి నష్టాలకు అడ్డు కట్ట వేయడానికి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిపించారు. విశేషం ఏమిటంటే అధికారంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్న ఈ రాజకీయ పార్టీ అనుబంధ యూనియన్ సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ దరి దాపుల్లో కూడా ఓట్లను సాధించక ఓడిపోయింది. గుర్తింపు ఎన్నికల కారణంగా సమస్యలు తొలగిపోయి సమ్మెల సంస్కృతికి తెరపడింది. కార్మికులు కూడా సమ్మెలు అంటేనే విసుగుచెందడం మొహం చాటేసారన్నది నూటికి నూరు పాళ్ళు నిజం. అప్పటి నుండి సింగరేణి అధిక బొగ్గు ఉత్పత్తిని సాధిస్తూ లాభాల బాటలో పయనిస్తున్నది. ఇక అసలు విషయానికి వస్తే ఆరవ సారి గుర్తింపు సంఘం ఎన్నికలు 05,అక్టోబర్ 2017 లో జరిగాయి. అప్పటి తెరాస ఇప్పటి భారాస రాజకీయ పార్టీ అనుబంధ కార్మిక సంఘం తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు సంఘంగా గెలుపొందగా, కమూనిస్ట్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏ.ఐ.టి.యు.సి ) రెప్రజెంటేటివ్ సంఘంగా ఎనికైంది . హోరాహోరీగా జరిగిన ఈ గుర్తింపు సంఘం ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలను తలపించాయి. ఎన్నికల అధికారి దగ్గర గుర్తింపు పొందిన 14 కార్మిక సంఘాలు పోటీ చేసాయి . ఆ సమయం లో 01,ఆగస్ట్,2017 తేదీ నాటికి సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాలలో ఆన్ రోల్ లో ఉన్న 52,534 కార్మికుల్లో 49,877 మంది కార్మికులు తమ ఓటు హోక్కును వినియోగించుకున్నారు. బిఆర్ఎస్ అనుబంధ తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘానికి తొమ్మిది ఏరియాల్లో 23వేల848 (47.81శాతం) ఓట్లు తెచ్చుకుని గుర్తింపు సంఘంగా ఎన్నికైంది. కమూనిస్ట్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏ.ఐ.టి.యు.సి ) కేవలం 2 ఏరియాల్లో గెలిచి 19,631(39.36 శాతం) సాధించి రెప్రజెంటేటివ్ సంఘంగా ఎనికైంది. జనతా పార్టీ అనుబంధ సింగరేణి మినేర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ( ఎచ్.ఎం.ఎస్.) కు కేవలం 3910 (7.84 శాతం ) సి.పి.ఎం.అనుభంద సింగరేణి కాలరీస్ యూనియన్ (సి.ఐ.టి.యు.సి) కు కేవలం 1646 (3.30 శాతం ) ఓట్లు పోలయ్యాయి. తిరిగి అప్పటినుంచి సింగరేణిలో ఇటు సింగరేణి యాజమాన్యం కానీ , అటు రాష్ట్ర ప్రభుత్వం కానీ ఎన్నికల ఊసే ఎత్తలేదు. తెరాస అనుబంధ కార్మిక సంఘం తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు సంఘంగా కొనసాగుతోంది. గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసినా తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం మే ఇంకా పెత్తనం చేస్తుండటం తో, మిగిలిన ముఖ్య కార్మిక సంఘాలల్లో ఆందోళన మొదలు అయింది . కమూనిస్ట్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏ.ఐ.టి.యు.సి ) ఇలాగైతే కుదరదని ఎన్నికలు నిర్వహించాలని కోర్ట్ కు వెళ్లి ఎన్నికల నిర్వహణకు మార్గం తీసుకు వచ్చింది. 6 నెలలలోపు ఎన్నికలు పూర్తి చేయాలని కోర్ట్ సూచనలు జారీ చేసింది . కోర్ట్ ఆదేశాల ప్రకారం డిప్యూటీ రీజినల్ లేబర్ కమీషనర్, ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ దగ్గర సమావేశాలు జరిగాయి, జరుగుతున్నాయి. సింగరేణి యాజమాన్యం కూడా కోర్ట్ కు వెళ్లి జూలై, 2023 వరకు గడువు కోరింది. అయినా ఎన్నికల నిర్వహణ పట్ల సింగరేణి యాజమాన్యం పూర్తి స్తాయిలో స్పందిన్చాకపోడం తో , చివరికి అక్టోబర్ 2023 లో ఎన్నికలు జరపడానికి ఎన్నికల అధికారి కసరత్తు ప్రారంబించారు. ఈ నెల 11 న ప్రత్యేక సమావేశాన్ని హైదరాబాదు లోని తన కార్యాలయంలో నిర్వహించారు. అదేరోజు ఎన్నికల నోటిఫికేషన్ ను త్వరగా ఇవ్వాలని 11 నాటి జరిగిన సమావేశం లో చర్చలు జరిపారు. ఈ నెల 22 నాడు సమావేశం కావాలని తీర్మానించారు. ఈ సమావేశమే చివరి సమావేశం లాగ పరిగణించి సినగారేణి ఎన్నికలకు మార్గం సుగమం చేసి ఎన్నికల నిర్వహణ తేదీలు నిర్ణయించి అక్టోబర్ 2023 నెలలో ఎన్నికలు జరిగేలా చూడాలని ప్రతిపక్ష యూనియన్ లు పట్టుబడుతున్నాయి. ఊ అంటారా ..ఊహూ అంటారా మరి ఏమి జరుగుతుందో చూడాలి మరి.

**అయితే ఇక్కడే అసలు ట్విస్ట్ ....**

కొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు తెలంగాణలో రాబోతున్నాయి. బారసా అధినేత ఇప్పటికే తమ పార్టీ 119 అభ్యర్థులకు గాను 115 అభ్యర్థులను ప్రకటించారు. మిగిలిన కాంగ్రెస్, బిజేపి లు ప్రకటించాల్సి ఉన్నది. ప్రభుత్వ యంత్రాంగం అయిన ఆయా జిల్లా కల్లెక్టర్లు మరియు ఎలక్షన్ ఆఫీసర్, లతో పాటు రెవిన్యూ , పోలీస్ ఇతర సంబదిత శాఖలు అసెంబ్లీ ఎన్నికల పనుల్లో బిజీగా ఉన్నాయి. మరి ఈ తరుణంలో సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు సాధ్యమేనా అనే ప్రశ్న తలెత్తుతోంది .ఇక్కడ ఇంకో ముఖ్య విషయం ఏమటంటే ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో బొగ్గగనులు ఉన్నాయి. ఈ జిల్లాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే వారి గెలుపు, ఓటముల తలరాతలను సింగరేణి కార్మికులు , వారి కుటుంబ సభ్యుల ఓట్లు మార్చివేసిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల కంటే ముందే సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగితే ఆ ఓట్ల ప్రభావం ఖచ్చితంగా అసెంబ్లీ ఎన్నికల పై పడితే తమ తల రాతలు ఎలా మారుతాయో అని అభ్యర్థులు భయపడుతున్నారు. ఈ ప్రభావం ఎక్కువగా అధికార పార్టీలో సహజంగా కనిపిస్తుంది . ఇక అధికార పార్టీ చేతిలో యంత్రాంగం ఉంటుంది కాబట్టి మరి సింగరేణి ఎన్నికలు ఇప్పట్లో పెట్టక పోవచ్చు అనే మాట కూడా వినిపిస్తోంది.ఒక్కటి మాత్రం నిజం రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేకుంటే ఎన్నికలను జరపడం అసాధ్యమని పరిశీలకులు భావిస్తున్నారు. మరి ఈ నెల 22 నాడు సింగరేణి యాజమాన్యం ఎలాంటి నిర్ణయం చెబుతుందో చూడాలి మరి.

1 ) సింగరేణి లో ఎన్నికలు ప్రస్తుతం జరగాల.. వద్దా..? 2 ) జరిగితే కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ఎలా ఉండాలి..?

3) ఎన్నికలు ఎలా, ఏ పద్దతి లో బ్యాలెట్ తోనా లేక ఇవిఎంలను వాడాలా...? 4 ) ఆర్టీసి సంస్థలో కూడా ఎన్నికలను నిర్వాహించడం లేదు, మరి సింగరేణిలో కూడా ఎన్నికలు వాయిదా పడితే, రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా లేకపోతే ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు...? 5) ఒక వేళ సింగరేణిలో ఎన్నికలు జరిపించడం జాప్యం జరిగితే, ప్రస్తుతం ఉన్న గుర్తింపు సంఘం లాగా హోదా కోసం, యాజమాన్యం తో కార్మికుల సమస్యలపై చర్చలలో పాల్గొనడానికి ఏమి చేస్తారు....? లాంటి ప్రశ్నలు సింగరేణి లో ఉన్న వివిధ రకాల యూనియన్ లలో కొతమంది అభిప్రాయాలు... వారి అభిప్రాయం ఎలాంటిదో, ఏమి చెప్పారో చూద్దాం..

### 1) ముస్కే సమ్మయ్య , సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి)కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ.

ఖచ్చితంగా ఎన్నికలు జరగాలి . ఇప్పటికే ఎన్నికలు జరిగి 8 సంవత్సరాలు జరుగుతున్నవి . కార్మికుల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయి. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వేదిక లేకుండా పోయింది. స్ట్రక్చరల్ కమిటీలు ,జెసిసి మీటింగులు జరగడం లేదు. అందువల్ల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే ఈనెల 22 నాడు నోటిఫికేషన్ ఇప్పించుటకు కృషి చేయాలని కోరుతున్నాను .కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ఇప్పటికే అమలు జరుగుతున్నది. దాన్ని సవరించి గుర్తింపు సంఘ ఎన్నికలలో కనీసం ప్రధమ, ద్వితీయ హోదాతో ఓట్లు పొందిన రెండు సంఘాలను గుర్తించినట్లయితే కార్మికులకు కొంత ఊరట ఉంటుంది. ఒకే సంఘం కనుక గుర్తింపు సంఘం గా కొనసాగితే ఆ సంఘాన్ని యాజమాన్యం లొంగదీసుకునే అవకాశం ఉంటుంది. అదే రెండు సంఘాలను రికగ్నైజేషన్, రిప్రెజెంటేటివ్ సంఘాలుగా గుర్తించినట్లయితే కార్మికులకు చాలా ఊరట ఉంటుంది.ఎన్నికలు ఇవిఎం లు ద్వారా కాకుండా బ్యాలెట్ పేపర్ల ద్వారా ఎన్నికలు జరగాలి. ఆర్. టి.సి లాగే ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉండకపోవచ్చు, లేకపోవచ్చు ఆర్టీసీ లాగా సింగరేణి ఉంటుంది అని నేను అనుకోవడం లేదు. సింగరేణిలో పరిస్థితులు వేరు. ఇప్పటికే గుర్తింపు సంఘ ఎన్నికలపై యాజమాన్య ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయం తీసుకోక పోవడం వల్ల సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకత్వాన కోర్టుకుపోవడంతో ఎన్నికలపై చర్చ జరుగుతుంది. ఎన్నికలు పెట్టాలని లేబర్ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు . లేనట్లయితే ఎన్నికలపై మాట్లాడే నాధుడే కరువయ్యేవారు. ఏదైనా ఇప్పటికే అన్ని కార్మిక సంఘాలు ఎన్నికలకు సిద్ధం అని అంటున్నాయి . లేబర్ అధికారులు కూడా ఎన్నికలు పెట్టుటకు సిద్ధంగా ఉన్నారు .యాజమాన్య ప్రభుత్వాలు కూడా ఇప్పుడు ఎన్నికలు జరిగితే ప్రభుత్వ సంఘం ఓడిపోయే పరిస్థితి ఉంది కనుక తర్వాత పెట్టినట్లయితే ప్రభుత్వానికి లాభం జరుగుతుందని యాజమాన్యం, ప్రభుత్వం కలిసి కుట్ర చేస్తున్నారు కానీ ఎన్నికలు అవసరం లేదు అని వారు ఎక్కడ మాట్లాడటం లేదు. ఒకవేళ ఎన్నికలు జరగకపోతే అన్ని సంఘాలను సమాన ప్రాతిపదికన గుర్తించాలని యాజమాన్య ,ప్రభుత్వాలకు తెలపడమే కాకుండా కోర్టులో కూడా మా వాదనను వినిపిస్తున్నాము ,వినిపిస్తాం.

### 2) మంద నరసింహారావు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేబీసీసీ సభ్యులు (సిఐటియు)

సింగరేణిలో ఎన్నికలు జరపాలి. కోడ్ ఆఫ్ డిస్ ప్లేన్ తీసుకున్నట్టు మార్క్ చేయాలి అన్ని యూనియన్లకు అవకాశం కల్పించాలి రిప్రెటేషన్ చేసే అవకాశం కల్పించాలి సెంట్రల్ కోడ్ ప్రకారం రెండు సంవత్సరాలకు ఒకసారి, రెండు ఓట్ల సిస్టంతో ఎన్నికలు నిర్వహించాలి. ఎన్నికలు బ్యాలెట్ పద్ధతినే నిర్వహించాలి. రాజకీయ జీవితం లేకుండా యూనియన్లతో ప్రాతినిధ్యం గుర్తింపు సంఘాలుగా మరియు రిజిస్టర్ సంఘాలకు ఉన్నటువంటి ప్రజాస్వామ్య బద్ధమైన హక్కులను కల్పించాలి, గెలిచిన ప్రతినిధి సంఘాలకు ఒప్పందం చేసుకునే అవకాశం ఉండాలి. ఒకవేళ ఆర్. టి.సి లాగే ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా లేకపోతే, ఎన్నికలు జరపకపోతే 1998కి ముందు ఎలా అన్ని యూనియన్లకు పద్ధతి ఉందో ఆ పద్ధతినే కొనసాగించాలి, మైన్ కమిటీ సేఫ్టీ కమిటీ వెల్ఫేర్ కమిటీ తో సహా ఏరియాలలో సింగరేణి వ్యాప్తంగా అన్ని కమిటీలలో అన్ని యూనియన్లకు ప్రాతినిధ్యం ఉండేలా చూడాలి. ఇప్పటికైతే యజమాన్యం అంగీకరించింది డిప్యూటీ సీఎం ముందు సమానంగా చూస్తామని ప్రతి కమిటీలలో మేనేజ్మెంట్ నిర్వహించే అఫీషియల్ కమిటీలను అన్ని యూనియన్లకు సమాన ప్రాతినిధ్యం ఉండేటట్లు కింది స్థాయి వరకు కంపెనీ యాజమాన్యం సర్క్యులర్ జారీ చేయాలి.

### 3) జెట్టి శంకర్ రావు, శ్రీరాంపూర్ ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్.

సింగరేణి లో ఖచ్చితంగా ఎన్నికలు జరగాలిసిందే . కోడ్ ఆఫ్ డిస్నిన్ ను మార్చాల్సిన అవసరం ఉంది. ఎన్నికలు బ్యాలెట్ పద్దతి లో నిర్వహించాలి. ఎన్నికలు జరపకపోతే చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాము. అన్ని కార్మిక సంఘాలను మైన్స్ పై గేటు మీటింగ్ లకు అనుమతించాలి, జిఎం స్థాయిలో అధికారులతో నెలకు రెండు సార్లు సమస్యలపి వినతి పత్రం తీసుకుని పరిష్కరించాలి. కార్మిక పెండింగ్ సమస్యలపై చర్చ జరుగడం లేదు. వాటిని అమలు పరచడం లేదు.వాటిని కూడ పరిష్కరించాలి.

### 4) పేరం రమేష్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక్ సంఘ్ (బిఎంఎస్), వర్కింగ్ ప్రెసిడెంట్

సింగరేణి లో ప్రస్తుతం ఎన్నికలు జరగాలి.ఎప్పుడో 25 ఏళ్ల క్రితం రాసుకున్న కోడ్ ఆఫ్ డిస్నిన్ ను మార్చాల్సిన అవసరం ఉంది. ఎన్నికలు బ్యాలెట్ పద్దతి లో నిర్వహించాలి.ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అనే దానికి గతంలో ఉన్న ప్రభుత్వాలు సింగరేణిలో ఎన్నికల సమయంలో ఎలక్షన్ ఆఫీసర్ని రిక్రూట్మెంట్ చేసి సజావుగా ఎన్నికలకు జరిపించేది .ఇప్పుడు సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువైన తర్వాత యాజమాన్యం పూర్తిగా ప్రభుత్వం చెప్పు చేతుల్లోఉండడం వల్లే ఈ జాప్యం జరుగుతుంది. ఒకవేళ ఆర్. టి.సి లాగే ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా లేకపోతే పోరాటాలు చేసిన ఎన్నికలు జరిగే విధంగా కొట్లాడుతాము. ఎన్నికలు జాప్యం జరిగితే ప్రస్తుతం ఉన్న గుర్తింపు సంఘం లాగా హోదా కోసం ఎన్నికలు జరిగేంతవరకు అన్ని సంఘాలను పెట్టి స్థాయి నుండి టాప్ లెవెల్ వరకు సమానంగా చూడాలి. అలాంటివి జరగనియెడల సేఫ్టీ మైన్స్ కమిటీ ట్రైపాడ్ సమావేశాలలో మా యూనియన్ నాయకత్వాన్ని బై ఫోర్సుబుల్ గా పంపుతాం.



## పొత్తూరులో వైద్య శిబిరం

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 19 ( మనం న్యూస్): డ్రై డే, ఫీవర్ సర్వేలో భాగంగా మండలంలోని పొత్తూర్ ఎస్సీ కాలనీలో జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 48 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 14 జ్వర కేసులు నమోదు కాగా ఉచితంగా మందులను అందించారు. అనంతరం డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీరాములు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతీ మంగళ, శుక్రవారాల్లో డ్రై డే నిర్వహించాలని తెలిపారు. ఎవరికైనా అధిక జ్వరం, దగ్గు, తీవ్రమైన ఒళ్ళు నొప్పులుంటే వెంటనే గ్రామంలోని ఆశా వర్కర్, ఏ ఎన్ ఎం ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ కట్ట రమేశ్, స్థానిక ఎంపిటిసి సభ్యులు పట్నం అశ్విని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ను ప్రశంసించిన జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్

కొమురంభీం అసిఫాబాద్,సెప్టెంబర్19 (మనంన్యూస్) ఇటీవల పంజాబ్ లో నిర్వహించిన ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో సెపక్ టక్ర ఆట విభాగంలోజిల్లా పోలీస్ స్పెషల్ పార్టీ విభాగానికి చెందిన పొట్ట గోపి రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పొట్ట గోపిని ఎస్పీ కే.సురేష్ కుమార్ పోలీస్ కార్యాలయంలో మెడల్ తో ప్రశంసించారు.ఈ సందర్భంగా ఎస్పీ కే.సురేష్ కుమార్ మాట్లాడుతూ మరెన్నో గొప్ప విజయాలు సాధించి, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్. ఐ పెద్దన్న పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని కలిసిన జర్నలిస్టులు



రామకృష్ణపూర్,సెప్టెంబర్ 18 (మనం న్యూస్): రామకృష్ణాపూర్ పట్టణ నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన జి రాజశేఖర్‌ను రామకృష్ణాపూర్ పట్టణ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ పట్టణంలో గణపతి నవ రాత్రులు మండపాలు ఇప్పటివరకు 95 ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. మిగత మండపాల వారు కూడా త్వరగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్త తీసుకోవాలి. విద్యుత్ కనెక్షన్లు ఏఈ వారి సలహాలు సూచనలు తో కనెక్షన్లు చేయించుకోవాలి. ప్రతి మండపం వద్ద కనీసం ఇద్దరు వాలంటరీలు ఉండేలా నిర్వాహకులు చూసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద డీజేలకు అనుమతిలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో పరికిపండ్ల రాజు,పోలుదాసరి శ్రీనివాస్ ,రామిళ్ళ శ్రీనివాస్,తూముల భవిష్యత్,రణవేన రాకేష్ పాల్గొన్నారు.

## ఎన్టీపిసిలో దారుణ హత్య



గోదావరిఖని, నవంబర్ 19 (మనం న్యూస్): ఎన్టీపిసి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాజిపల్లి గ్రామానికి చెందిన మేకల లింగయ్య(50) అనే రియల్ ఎస్టేటర్ దారుణ హత్యకు గురయ్యారు. స్థానికులు,బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... లింగయ్య సాయంత్రం తన కుక్కతో వాకింగ్ చేస్తుండగా గుర్తు తెలియని దుండగులు వేటకొడవళ్లతో దాడి చేసి దారుణంగా నరికి చంపారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## అంగన్వాడీల సమ్మెతో పిల్లలు తల్లులు నష్టపోవద్దు

### అంగన్వాడి సెంటర్లకుపౌష్టికాహారం సరఫరా

### సూపర్వైజర్ శోభ రాణి



మెట్‌పల్లి సెప్టెంబర్ 19 ( మనం న్యూస్) అంగన్వాడీల సమ్మెతో సెంటర్లకు వచ్చే పిల్లలు, పిల్లల తల్లులు పౌష్టికాహారం తీసుకోవడంలో నష్టపోవద్దని కలెక్టర్ ఇచ్చిన ఆదేశానుసారంతో సెంటర్లకు పౌష్టికాహారం సరఫరా చేస్తున్నామని ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభారాణి తెలిపారు మంగళవారం పట్టణంలోని సుల్తాన్ పుర అంగన్వాడి సెంటర్లో సెంటర్‌కు పౌష్టికాహారం పప్పు బస్తాలను ఆర్ పి కి సెంటర్లో అప్పచెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమతోపాటు ఆర్పీలకు కూడా అంగన్వాడి సెంటర్ల లో విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశాలు ఉండడం వల్లే ఆర్పీలకు పౌష్టికాహారం అప్పజెప్పి అంగన్వాడి సెంటర్లు నడిచేలా చూస్తున్నామని అన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ తీరుపై యువకుల నిరసన

### మధ్యాహ్న భోజన పథకాన్ని నీరుగారుస్తోందని ఆందోళన



చిగురుమామిడి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మధ్యాహ్న భోజన పథకాన్ని నీరుగారస్తోందని పేర్కొంటూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో యువకులు మంగళవారం నిరసన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు వెళ్లిన గ్రామంలోని యువకులు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందక నానా అవస్థల పాలవుతున్నారని పేర్కొంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించుకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుండడంతో విద్యార్థులు ఆకలితో ఇబ్బందులెదుర్కొంటున్నారన్నారు. నిరుపేద విద్యార్థులకు సరైన ఆహారం అందక అలమటిస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైంది కాదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలలో నెలకొన్న పలు సమస్యలు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. నూతన వంట గదుల నిర్మాణం పూర్తి చేసి దాదాపు సంవత్సరం గడుస్తున్నా నిరుపయోగంగా ఉన్నాయని ఇంకా వాటిని ప్రారంభించలేదని కేవలం నిధుల



కోసమే వంటగదులు నిర్మాణం చేశారా..? అని ప్రశ్నించారు. పాఠశాలలో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించడం లేదని పరిశుభ్రత విషయంలో స్కూల్ ఉపాధ్యాయులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. పల్లె ప్రకృతి వనం దగ్గరలో ఉండటం వలన, విద్యార్థులకు ఏమైనా ప్రమాదం జరిగినట్లయితే, బాధ్యత ఎవరు తీసుకుంటారన్నారు. వెంటనే పల్లె ప్రకృతి వనాన్ని స్కూలు నుండి మార్చాలని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాల ప్రాంతంలో ఇంకుడు గుంత నిర్మాణం కోసం గుంతను త వ్వించిన గ్రామపంచాయితీ పాలకవర్గం గత మూడు నెలలుగా మధ్యలోనే పనులను నిలిపివేసిందన్నారు. ఈ గుంతలో ఇటీవల కురిసిన వర్షాలకు నీరు నిలిచి దోమలకు ఆవాసంగా మారిందని తెలిపారు. వెంటనే గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించి ఇంకుడు గుంతను పూర్తి చేయాలని, సంబంధిత అధికారులు చొరవ తీసుకొని వంట గదులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట్ గ్రామ యువకులు బోయిని వంశీకృష్ణ , దామ శ్రీనివాస్ , ఠాకూర్ రానా , బోయిని ప్రశాంత్, బోయిని విజయ్ కుమార్ , విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, ఐఎన్టీయుసిలను గెలిపిస్తే గ్రాట్యుటీపై సీలింగ్ ను ఎత్తివేస్తాం



మంచిర్యాల, సెప్టెంబర్ 19 ( మనం న్యూస్) : రాబోయే అసెంబ్లీ, సింగరేణి గుర్తింపు సంఘం ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీని, సింగరేణి కోల్ మైన్స్ యూనియన్ (ఐఎన్‌టియుసి) లను గెలిపిస్తే కార్మికుల సమస్యలు పరిష్కరించడమే కాకుండా ముఖ్యంగా గ్రాట్యుటీ పై ఉన్న సీలింగ్ ను ఎత్తివేస్తామని ఆ యూనియన్ శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు హామీ ఇచ్చారు. మంగళవారం ఏరియాలోని ఆర్.కే.6 గనిలో జరిగిన గేట్ మీటిగులో ఆయన మాట్లాడుతూ 339 ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసి ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం, డెత్ కంపెన్ సేషన్ ఇప్పిస్తామని, అదేవిధంగా తెలంగాణా ఇంక్రిమెంట్ ను బేసిక్ లో కలుపుతామని, వారసత్వ ఉద్యోగాలకు వయస్సు 40 ఏళ్లకు పెంచుతామని, కొత్త గనులు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు కొత్త ఉద్యోగాలు ఇస్తామన్నారు. బొగ్గు గని కార్మికుల 11 వేతన ఒప్పందం విషయం లో డి.పి.ఈ .గైడ్ లైన్స్ ఉల్లంఘన జరిగిందని కోర్ట్ ద్వారా 60 గడువును కోల్ ఇండియా ఆఫీసర్స్ అసోసియేషన్ తెచ్చుకుని అడ్డు కోవడం సరి కాదన్నారు. బొగ్గు గని కార్మికులు అయోమయంలో ఉన్నారని కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి పరిష్కరించాలని కోరారు .లేకుంటే అక్టోబర్ నెల 5,6,7 తేదీల్లో సమ్మెకు అన్ని జాతీయ సంఘాలు సమ్మెకు పిలుపు నిచ్చిన మేరకు సింగరేణి కార్మికులు కూడా సమ్మె లో పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ కౌన్సిల్ సభ్యులు భీమ్ రావు, గరిగే స్వామి, సమ్ము రాజయ్య, నాయకులు రామచందర్ ,సత్తయ్య ప్రవీణ్ , వెంకటేశ్వర్లు,తిరుపతి తదితరులు పాల్గొన్నారు .

# వర్గీకరణ బిల్లును సాధించుకు రావాలి అన్నా



### మంద కృష్ణమాదిగను కలసి కోరిన

### చెన్నూరి సమ్మయ్య మాదిగ

మంచిర్యాల,19 సెప్టెంబర్ (మనం న్యూస్): ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లుకి చట్టబద్దత కల్పించాలని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి చేయడానికి, వర్గీకరణ సాధన కోసం డిల్లీకి వెళ్తున్న ఎం.ఆర్.పి.ఎస్. వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగను మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య మాదిగ కలిసారు. జిల్లా అధ్యక్షులు ఐన తర్వాత మొదటి సారిగా కలిసిన సందర్భంగా మరియు జాతి ఆకాంక్ష అయిన వర్గీకరణని సాదించుకోని స్వరాష్ట్రం తిరిగిరావాలని అయన మంద కృష్ణ ను కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగను శాలువాతో సన్మానించారు. కాగా సోమవారం నాడు మహేళా రిజర్వేషన్ బిల్ ఆమోదం పొందినట్లు వార్త గుప్పు మనడంతో ఎస్సి వర్గీకరణ బిల్లుకి కూడా చట్టబద్దత కల్పించేలా ఎం.ఆర్.పి.ఎస్. వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ డిల్లీకి వెళ్ళడం చర్చనీయాంశమైంది.

# 9వ రోజు కొనసాగిన అంగన్వాడీల నిరవధిక సమ్మె




మెట్‌పల్లి సెప్టెంబర్ 19 ( మనం న్యూస్ ) పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట జాతీయ రహదారి సమీపంలో తొమ్మిదవ రోజు అంగన్వాడీ కార్యకర్తలు నిరవదిక సమ్మెను కొనసాగించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించడంలో అంగన్వాడీలు కూడా పోరాటం చేశారని మరో మారు గుర్తు చేశారు. కాగా అధికారులు మాత్రం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టి మహిళా సంఘాలు రాసుకునే ఆర్పిలకు అంగన్వాడి సెంటర్లను అప్పజెప్పడం హేయమైన చర్యయన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని. వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువమంది ఉన్నారని అన్నారు. చాలా సంవత్సరాలుగా ఐసిడిఎస్ లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. అయినా కనీస వేతనం పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర చట్ట భద్రత కల్పించి అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనంగా 26వేలు ఇవ్వాలని అన్నారు. పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10 లక్షలు, హెల్పర్లకు 5 లక్షలు చెల్లించాలన్నారు. అంతేకాకుండా వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలన్నారు. 60 సంవత్సరాల తర్వాత అంగన్వాడి ఉద్యోగులు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం 5లక్షలు చెల్లించాలన్నారు. ఆరోగ్యలక్ష్మి మెనూ చార్జీలు పెంచాలని అన్నారు. డబుల్ సిలిండర్ అన్ని కేంద్రాలకు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి, ఏఐటీయూసీ అంగన్వాడి రాష్ట్ర కార్యదర్శి ఏ భాగ్యలక్ష్మి, మెట్ పల్లి అర్బన్ మాధస్తు లక్ష్మి, మాదాస్తు పద్మ, నజీమా, తిరుక్కో వేల శ్రీదేవి, విజయలక్ష్మి, సుమలత, మెట్ పల్లి రూరల్ కోలు సుమలత,దీప, మల్లాపూర్ మండల్ సంధ్యారాణి, రజిత, ఇబ్రహీంపట్నం మండల్ సమీం సుల్తానా, జి లక్ష్మి నర్సు , ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి ఉస్మాన్, రామిళ్ళ రాంబాబు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలి

### మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు



జమ్మికుంట, సెప్టెంబర్ 19 (మనం న్యూస్)ః ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలువాలని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని మారు తిన గర్ లో జయ బోర్ వెల్ యజమాని, బేడ బుడగ జంగాల సంఘం మండల అధ్యక్షుడు తూర్పాటి లింగయ్య ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రాజేశ్వరరావు మాట్లాడుతూ రక్తదానం చేయటం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగుల ప్రాణాలను కాపాడిన వారవుతారన్నారు. ఆరోగ్యవంతులు, యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆరోగ్య సమస్యలు లేని వారు ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని ఎలాంటి ఆపోహాలు వద్దని సూచించారు. అనంతరం లింగయ్య మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి విజయం కోరుతూ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు, బేడ బుడగ సంఘం నాయకులు మల్లయ్య, శివ, గంగయ్య, సమ్మయ్య లతో పాటు రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ కిషన్ రావు, డీపీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సిరిసిల్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా సూర దేవరాజు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): సిరిసిల్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా సూర దేవరాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సేవలను గుర్తించి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా రెండోసారి అవకాశం కల్పించిన పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, నాగుల సత్యనారాయణ, కేకే మహేందర్ రెడ్డి, సంగీతం శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు పాటుపడతానని, సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రతి గడపకు చేరే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు అంతర్జాతీయ గుర్తింపు

### ప్రతిష్టాత్మక అంతర్జాతీయ గ్రీన్ స్కూల్ అవార్డు



కరీంనగర్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): అత్యుత్తమ విద్యావిధానాల ద్వారా నాణ్యమైన విద్య అందిస్తోన్న అల్ఫోర్స్ విద్యాసంస్థల కీర్తికిరీటంలో మరో కలికి తురాయి చేరింది. అమెరికాలోని న్యూయార్క్‌లో నిర్వహించిన అంతర్జాతీయ ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ కార్యక్రమంలో అంతర్జాతీయ గ్రీన్ స్కూల్ అవార్డును సొంతం చేసుకుంది. ప్రపంచ అతిరథమహారథులు, ప్రఖ్యాత వ్యక్తుల చేతుల మీదుగా పాఠశాలలో అవలంభిస్తోన్న విద్యా విధానాలను ప్రశంసిస్తూ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్ర మంలో విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ అవార్డు రావడం ద్వారా విద్యాసంస్థల బాధ్యత మరింత రెట్టింపైందన్నారు. అత్యాధునిక వసతులతో విద్య, సమాజానికి ప్రామాణికంగా నిలుస్తూ, పరిరక్షణకు చేయూతనిస్తూ తమ విద్యాసంస్థలు అగ్రగామిగా కొనసాగుతున్నాయన్నారు. పాఠశాలలో అందిస్తున్న ప్రతి వసతి అంతర్జాతీయ ప్రమాణాలతో ఉందని చెప్పారు. ప్రతి అంశాన్ని చక్కగా భోధిస్తూ సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తూ ఉత్తమంగా కార్యకలపాలను నిర్వర్తిస్తున్నామని తెలిపారు. పాఠశాల వార్షిక ప్రణాళికలో భాగంగా అపార అనుభవం గల ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణత్య విద్యతో పాటు సర్వతోముఖాభివద్ధికై అహర్నిశలు కషి చేస్తూ సత్ఫలితాలు సాధి స్తున్నామని ఆయన చెప్పారు. ఇదే విధంగా తమ విద్యాసంస్థల్లో పర్యావరణ పరిరక్షణ పద్ధతులను స్ఫూర్తిదాయకంగా అమలు పరుస్తున్నామని తెలిపారు. గత 33 సంవత్సరాలుగా అనుసరిస్తున్న బోధన పద్ధతులు, ఆదర్శనీ యంగా కొనసాగిస్తున్న బోధనతో మార్గదర్శకంగా నిలుస్తూ సంచలనాత్మక ఫలితాలను సాధిస్తున్నట్లు న రేందరెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మక అవార్డు రావడం వల్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఈ అవార్డు రావడానికి ఎల్లప్పుడు చేయూతనిస్తూ ఉత్సాహపరుస్తోన్న తల్లిదం డ్రులకు, తరగతి గదుల్లో అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తోన్న సిబ్బంది, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.

## మహిళా బిల్లుకు మోక్షం.. మరో చరిత్రకు శ్రీకారం

### - ఏఎంసిమాజీ చైర్మన్ ఎలుక అనిత-ఆంజనేయులు



తిమ్మాపూర్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): కేంద్ర క్యాబినెట్ లో మహిళా రిజర్వేషన్ కు ఆమోదించడంపై కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎలుక అనిత-ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఈ సందర్భంగా ఎలుక అనిత-ఆంజనేయులు మాట్లాడుతూ ముందుగా మహిళ బిల్లు కోసం విశేషంగా కృషిచేసి సాధించిన కల్వకుంట్ల కవితకు ధన్యవాదాలు, పార్లమెంటు, శాసన సభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ కు ఆమోదం తెలిపిన కేంద్ర క్యాబినెట్ ను స్వాగతిస్తు న్నామని తెలిపారు. చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవు తుందన్నారు.బిఆర్ఎస్ పార్టీ ఒత్తిడి, పోరాట ఫలితమే ఈ మహిళా రిజర్వేషన్ బిల్లు అని, మహిళా రిజర్వే షన్ బిల్లుతో పాటు ఓబీసీ రిజర్వేషన్ బిల్లును కూడా తీసుకురావాలన్నారు.దేశంలో మహిళ బిల్లు చర్చకు తీసుకొచ్చిన ఘనత ఖచ్చితంగా కవితకే దక్కుతుం దని అని తెలిపారు.

## సదరం శిబిరాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

### గ్రామీణాభి వృద్ధి అధికారి బి.శేషాద్రి

మంచిర్యాల, 19 సెప్టెంబర్ ( మనం న్యూస్ ): మంచిర్యాల జిల్లాలో ఈ నెల 20,25,29 తేదీల్లో జిలా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారి బి.శేషాద్రితెలిపారు. దివ్యాంగ ధృవీకరణ పత్రం పొడడానికి అర్హులైన వారు మ-సేవ-కేంద్రం ద్వారా స్లాట్ బుక్ చేసుకున్న వారు నిర్ణీత తేదీలలో శిబిరానికి హాజరు కావాలని, ధృవీకరణ పత్రం కాలపరిమితి ముగిసి పునరుద్ధరణతో పాటు నూతన ధృవీకరణ పత్రం కోసం అభ్యర్థులు హారుకావాలని కోరారు. ఈ నెల 20న శారీరక వికలాంగులు ,అర్థో, 50 మందికి, అదేవిధంగా 25న కంటి చూపు 30 మందికి, 29 న మూగ చెవుడు 50 మందికి, మానసిక వికలాంగులు 50 మంది అభ్యర్థులకు, కావున సకాలంలో శిబిరాలకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ కృషి

### జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి



మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్)ః వృత్తి నైపుణ్యం పొందిన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇందులో భాగంగానే ఆర్థిక సహాయం అందిస్తోన్నట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి అన్నారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలోని ఆండాళమ్మ కాలనీలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ నేర్చుకున్న మహిళలకు స్వయం ఉపాధి కుటీర పరిశ్రమల స్థాపనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ వివిధ రంగాల్లో వృత్తి నైపుణ్యం సాధించిన మహిళలకు స్వయం ఉపాధి పొందేందుకు కుటీర పరిశ్రమలు స్థాపించేందుకు జిల్లాలోని వివిధ బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయంగా తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించడం జరుగుతుందని, మహిళలు ఉపాధి పొందడమే కాకుండా ఇతర ప్రాంతాలలోని మహిళలకు ఆదర్శకంగా నిలిచి స్ఫూర్తి పొందేలా అవగాహన కల్పించాలని తెలిపారు. మహిళా సాధికారికత సాధ్యమైనప్పుడే కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వయోజనవిద్యా శాఖ ఇన్చార్జ్ అధికారి ఎ. పురుషోత్తంనాయక్, డి.ఆర్.పి.లు, మహిళలు, పాల్గొన్నారు


# విజయ బేరి సభ సక్సెస్‌తో కెసిఆర్ వెన్నులో వణుకు మొదలైంది

### అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ డిక్లరేషన్

### ల్యాండ్, సాండ్ మాఫియాగా మారిన కెసిఆర్ కుటుంబం

### జమ్మూకాశ్మీర్ ఉప ముఖ్యమంత్రి తారీఖ్ హమీద్


హుజురాబాద్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభ సక్సెస్ తో సిఎం కెసిఆర్ వెన్నులో వణుకు పుట్టిందని జమ్మూ కాశ్మీర్ ఉపముఖ్యమంత్రి , సిడబ్ల్యూసి సభ్యులు తారీఖ్ హమీద్ ఖార్ విమర్శించారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని కాట్రపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ హామీల గ్యారెంటీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి ల్యాండ్ మాఫియా, సాండ్ మాఫియా అంటూ రాష్ట్రంలోని విలువైన ఖనిజ సంపదను బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అప్పజెప్పి దొడ్డిదారిన కెసిఆర్ కుటుంబానికి సంపద నంత దోచిపెడుతుందని దుయ్యబట్టారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి రుణం తీర్చుకునే అవకాశం తెలంగాణ ప్రజలకు వచ్చిందని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణ



ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా వుంటారని ఆశాభావం వ్యక్తంచేశారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, తుక్కుగూడ బహిరంగ సభలో కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన డిక్లరేషన్ దానికి నిదర్శనమని పేర్కొన్నారు.

**అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ డిక్లరేషన్**
**: ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరు వెంకట్**

తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుకూలంగా ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచిందని, వచ్చిన తెలంగాణలో అధికారం చేపట్టిన కేసీఆర్ ప్రజల యొక్క ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి బల్మూరి వెంకట్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన పథకాలను కెసిఆర్ కాపీ కొట్టి తమ ప్రభుత్వమే అన్ని చేసినట్టుగా ఉత్తర కుమార ప్రగల్బాలు పలుకుతున్నాడని ,ఆధునిక పిట్టలదొర కేసీఆర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పైన అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, అన్ని వర్గాల ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్నారని, అయిన కేసీఆర్ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదని ఎద్దేవా చేశారు. కెసిఆర్ ప్రజా సమస్యలను గాలికి వదిలి దోచుకోవడం, దాచుకోవడం పైనే దృష్టి సారించాడని దీనిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని సమయం వచ్చినప్పుడు కెసిఆర్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెడతారని, అది ఎంతో దూరంలో లేదని అన్నారు.కెసిఆర్ అవినీతి పైన కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని, బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటేనని బల్మూరి ఆరోపించారు. తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కావాలని కోరుకుంటున్నారని దానికి అనుగుణంగా కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కేసీఆర్ కుటుంబ అక్రమాలను బయటకు తీసి శిక్షిస్తామని వక్తలు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర విమర్శలు చేశారు .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు నేరుగా మహిళల ఖాతాలోకి జమ చేస్తామని అన్నారు .ప్రతి గృహిణి తమకు అందుబాటులో ఉండే విధంగా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించి మహిళా సంక్షేమం కోసం



పాటుపడతామని ఈ సందర్భంగా అన్నార .రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళా మణులు ఉచితంగా ప్రయాణించే విధంగా ఆర్టీసీ బస్సులో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు .గృహ జ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను సరఫరా చేసే విధంగ చర్యలు చేపడతామని వారు అన్నారు .ఇళ్ళులేని ప్రతి నిరుపైన కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాన్ని కేటాయిస్తూ 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చారు .రైతు భరోసా కింద ప్రతి ఏటాకౌలు రైతులకు 15000 ఆర్థిక సాయం ,వ్యవసాయ కూలీలకు 12,000 ఆర్థిక సహాయంతో పాటు వరి పంటకు అదనంగా 500 రూపాయల బోనస్ను అందిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు .యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డును ప్రతి మండలంలో అందజేస్తామన్నారు .వృద్ధులకు ప్రతినెల 4000 రూపాయల పెన్షన్ అలాగే పదివేల రూపాయల రాజీవ్ బీమా పథకాన్ని అమలు చేస్తామని వారన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# గీతకార్మికుల మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

చిగురుమామిడి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్)ః రాష్ట్ర వ్యాప్తంగా కల్లు గీత కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ నిర్వహించతలపెట్టిన గీత కార్మికుల మహాధర్నా పోస్టర్‌ను కల్లుగీత కార్మిక సంఘం కరీంనగర్ జిలా కన్వీనర్ తాళ్లపల్లి తిరుపతిగౌడ్ మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాధర్నాకు పెద్ద ఎత్తున గీత కార్మికులు తరలివచ్చి సత్తా చూపించాలని పిలుపునిచ్చారు. కల్లుగీత కార్మికుల ప్రమాదాల నివారణకు సేఫ్టీ మోకులు అందిస్తానన్న రాష్ట్ర ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తోందన్నారు. కల్లుగీత కార్మికుల సంఘాల సభ్యులందరికీ తక్షణమే సేఫ్టీ మోకులతో పాటు ద్విచక్రవాహనాలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామానికి ఐదెకరాల స్థలాన్ని కేటాయించి, కల్లుగీత వృత్తిని ఆధునికరించే కార్యక్రమంలో భాగంగా పొట్టి జాతి తాటి, ఈత వనాలను పెంచాలన్నారు. గీత కార్మికులకు ఇస్తున్న పెన్షన్ 5 వేలకు పెంచాలని గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కెటిఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని మల్లేశం గౌడ్, సుందరగిరి గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, కొండాపూర్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గుడాల సంపత్ గౌడ్, నాయకులు బుర్ర భద్రయ్య గౌడ్, పచ్చిమట్ల రాజు గౌడ్, ముంజ వెంకన్న గౌడ్, బత్తిని సత్తి



గౌడ్, బత్తిని రాజయ్య గౌడ్ , కక్కర్ల బాలయ్య గౌడ్, కక్కెర్ల సమ్మయ్యగౌడ్, కక్కెర్ల రాజు గౌడ్ కక్కెర్ల సత్య గౌడ్ గద్దపాక సత్యం గౌడ్ బొమ్మగాని రాజు గౌడ్ పచ్చిమట్ల శ్రీను గౌడ్ పైడిపల్లి శ్రీను గౌడ్ కొమురె రాము గౌడ్ గుడాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా రామ్మూర్తి గౌడ్

జమ్మికుంట రూరల్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్)ః తెలంగాణ బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా జమ్మికుంటకు చెందిన దాసరి రామ్మూర్తి గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించేందుకు సహకరించిన తెలంగాణ బిసి సంక్షేమ సంఘం జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బిసి సంక్షేమ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని రామ్మూర్తి గౌడ్ తెలిపారు.



## ఎడ్ల శ్రీనివాస్‌ను పరామర్శించిన రవీందర్ సింగ్

కొత్తపల్లి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్)ః మాజీ జడ్పీటిసి సభ్యులు ఎడ్ల శ్రీనివాస్ తల్లి సీతారాంపూర్ మాజీ సర్పంచ భాగ్యమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ఆమె కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా భాగ్యమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, శ్రీనివాస్‌తో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వాసాల రమేష్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, దండబోయిన రాము తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీల గ్యారెంటీ కార్డుల పంపిణీ

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): హైదరాబాద్ విజయభేరి సభలో సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ కార్డులను ఏఐసీసీ ఇంఛార్జి ప్రీతం సింగ్ సిరిసిల్ల పట్టణ కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ చౌక్ నుండి బీవై నగర్ వరకు ఇంటింటికి ప్రజలకు వ్యాపారస్తులకు గ్యారెంటీ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, టిపిసిసి క్యాంపెయిన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, సంగీతం శ్రీనివాస్, మాజీ డిసిసి అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, కేకే మహేందర్ రెడ్డి, చీటి ఉమేష్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, తంగళ్లపల్లి, గంభీరావుపేట్, ఎల్లారెడ్డిపేట్, ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్, లక్ష్మారెడ్డి, బాల్ రెడ్డి, హమీద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర్య దేవరాజ్, దొంగాట నరసయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లయ్య



మంచిర్యాల, సెప్టెంబర్ 19 (మనం న్యూస్ ): ఎమ్మెల్సీ, తెలంగాణా బొగ్గుగని కార్మిక సంఘం గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లయ్య ఆమె నివాసంలో మంగళవారం మర్యాదక పూర్వంగా కలిసారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందించి పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ బిల్ ఆమోదం పొందడానికి కృషి చేసినందుకు ఆమెకు శుభా కాంక్షలు తెలిపారు.

## బిజెపి నియోజకవర్గ స్థాయి సంస్థాగత సమావేశం



తిమ్మాపూర్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గ స్థాయి బిజెపి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో సంస్థాగత సమావేశాన్ని మంగళవారం అలుగునూర్ 8వ డివిజన్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే, బిజెపి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు పాల్గొన్నారు. ఈ సమావేశం లో ముఖ్య నాయకులు, శ్రేణులతో కలిసి నియోజక వర్గంలో బిజెపి పార్టీని బలోపేతం చేయడంపై చర్చించి, రూట్ మ్యాప్ వంటి పలు అంశా లపై చర్చించారు. ఈ సందర్భంగా మార్తినేని ధర్మా రావును నియోజకవర్గ ఇన్చార్జ్ గడ్డం నాగరాజు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాడ వెంకట్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, బొంత కళ్యాణ్ చంద్ర, స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, రంగు భాస్కర చారి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మైపాల్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొలిపాక రాజు, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాజు, మండల అధ్యక్షులు జగదీశ్వర్ చారి, ఏను గుల అనిల్, రాపాక ప్రవీణ్, నగునూరి శంకర్, తది తరులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీని విజయవంతం చేయాలి

### బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మల్లేశం పటేల్ పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో ఈ నెల 21న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్ పిలుపునిచ్చారు. యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఛలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ ఆ సంఘం కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో పార్లమెంట్ వద్ద మహాధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర మంత్రులను కలిసి కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున అన్ని కుల సంఘాలు నాయకులు పార్టీలకు అతీతంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ



కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గాండ్ల రమేష్ పటేల్, జిల్లా కార్యదర్శి పయ్యావుల మహేష్,యువజన సంఘం నగర ఉపాధ్యక్షులు రావుల రాజు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్‌లో చేరిన వెనిశెట్టి ప్రకాష్

జమ్మికుంట రూరల్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్)ః జమ్మికుంట ప్రముఖ వ్యాపారవేత్త , ఆర్యవైశ్య నాయకులు వెనిశెట్టి ప్రకాష్ మంగళవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బల్మూరి వెంకట్ ప్రకాష్‌కు కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వెనిశెట్టి ప్రకాష్ గత 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో పని చేసి వివిధ పదవులు నిర్వహించారు. ఇప్పుడు సోనియా గాంధి ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ పథకాలకు ఆకర్షితుడై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకున్న అనుభవంతో ఈ ప్రాంతంలో బల్మూరి వెంకట్ నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ములుగూరీ సదయ్య, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, సీనియర్ నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద కనీస ఏర్పాట్లు చేయరా..?

### - హిందువుల పండుగల పట్ల నగరపాలక సంస్థ నిర్లక్ష్యం
### : బిజెపి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ ప్రవీణ్ రావు



కరీంనగర్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్)ః హిందువుల ఆరాధ్య దైవం, ప్రధమ పూజలందుకునే వినాయక నవరాత్రి ఉత్సవాల పట్ల కరీంనగర్ నగర పాలక సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, కరీంనగర్ లోని వినాయక మండపాల వద్ద ముస్సిపల్ కార్పొరేషన్ కనీస ఏర్పాట్లు చేయకపోవడం తగదని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. మంగళవారం కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం, నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కనీస సౌకర్యాలు రోడ్లు, విద్యుత్ సౌకర్యం, మంచినీటి వసతి కల్పించకపోవడం విచారకరమన్నారు. కరీంనగర్లోని చాలా ప్రాంతాల్లో నీ మంటపాల వద్ద రహదారులు సరిగ్గా లేవన్నారు. మంటపాల వద్ద గుంతలు పూడ్చి, డస్ట్ పోయాల్సిన నగరపాలక సంస్థ నిద్రమత్తులో ఉందన్నారు. ఇప్పటికీ వినాయక నవరాత్రి ఉత్సవాల కోసం కనీస ఏర్పాట్లపై మున్సిపల్ కార్పొరేషన్ ఆలోచన చేయకపోవడం సరికాదన్నారు. హిందువుల పండుగల పట్ల మున్సిపల్ కార్పొరేషన్ వివక్ష ప్రదర్శిస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్, కమిషనర్ లు తక్షణం వినాయక మంటపాల వద్ద తగిన సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ సభలో జనసందోహాన్ని చూసి జడుసుకుంటున్నారు

### చెన్నూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజా రమేష్ బాబు

మందమర్రి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్)ః హైదరాబాద్‌లో జరిగిన బహిరంగ సభకు వచ్చిన జన సందోహాన్ని చూసి బిఆర్ఎస్, బిజెపిలు జడుసుకుంటున్నాయని చెన్నూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజా రమేష్ బాబు అన్నారు. చెన్నూరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చి సభ విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం మందమర్రి లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాల్క సుమన్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ కి, పార్టీలో ఆదరణ పొందుతున్న తనని చూసి ఓర్వ లేక ఆయన సొంత డబ్బా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ ఓటమి భయాన్ని తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గౌరవప్రదమైన సింగరేణి ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చింది అమ్ముడుపోవ



డానికి కాదని, నియోజకవర్గం నుంచి అరాచక శక్తిని, బానిసత్వాన్ని తరిమికొట్టడానికే తాను వచ్చానని వ్యాఖ్యానించారు. ఈ ప్రాంత ప్రజలను బానిసలుగా చూస్తూ,అహంకార వైఖరితో పాలన సాగిస్తున్న బాల్క సుమన్ కు చెన్నూరు ప్రజలు రానున్న ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పే విధంగా ప్రజలను చైతన్యం చేసి నియోజకవర్గం నుండి తరిమికొట్టెందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. తనతో ఇతర రాజకీయ పార్టీ నాయకులు, కార్మిక సంఘం నాయకులు మాట్లాడితే పార్టీ మార్పుకు చర్చలు జరుగుతున్నాయని ప్రచారం చేయడం లోనే సుమన్ భయం కనిపిస్తుందన్నారు. అసత్య ఆరోపణలు, ప్రచారం తో తనలోని భయాన్ని దాచి బయటకు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. ఇప్పటికైనా నీతి నిజాయితీ తో మాట్లాడాలని, అసత్య ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య, మందమర్రి మండల ప్రెసిడెంట్ కడరి జీవన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాసరెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు గోపతి బానేష్, ఐఎన్‌టియుసి ప్రెసిడెంట్ చంద్రగిరి ఎల్లయ్య, సీనియర్ నాయకులు లింగన్న, రవీందర్, లాజర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పొన్నం హరీష్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్, వ్యవసాయాధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి

## ఎంపిపి కొత్త వినీత

చిగురుమామిడి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):మండలంలో నెలకొంటున్న సమస్యల నేపథ్యంలో విద్యుత్, వ్యవసాయ శాఖ అధికారులు నిత్యం రైతులకు అందుబాటులో ఉండాలని ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది గ్రామాల్లో అందుబాటులో ఉండడం లేదని, తద్వారా విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తిన ప్రతి సారి తీవ్ర ఇబ్బందులు పాలు కావాల్సి వస్తోందని సమావేశం దృష్టికి తీసుకెళ్లారు. అదే విధంగా రైతు వేదికల్లో నామమాత్రంగా సమావేశాలు నిర్వహిస్తోన్న వ్యవసాయశాఖ అధికారులు, రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా కనీసం సలహాలివ్వడానికి కూడా అందుబాటులో ఉండడం లేదని పేర్కొన్నారు. అంగన్వాడి పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలలో సైతం పారిశుధ్య పనులు లోపించి, పిల్లలకు సీజనల్ వ్యాధులు వస్తున్నాయని పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ అధికారులు రైతులకు గ్రామస్తులకు అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, రైతుల వద్ద నుంచి ఫోన్ రాగానే సమాధానం చెప్పి సమస్య పరిష్కరించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ఏఈవోలు రైతు వేదికలతో పాటు




రైతులకు అందుబాటులో ఉంటూ బ్యాంకు అధికారుల దగ్గరికి వెళ్లి రైతుల సమస్యలపై రుణమాఫీపై అవగాహన కల్పించాలన్నారు. ఆంగన్వాడి ప్రభుత్వ పాఠశాల లో తోపాటు గ్రామంలో పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిడిఓ సబిత, తహసిల్దార్ నరేందర్, ఎంపీడీవో నరసయ్య వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## డీజేలను వాడితే కఠిన చర్యలు

## ఎస్సై లక్ష్మణ్



లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 19(మనం న్యూస్ ): వినాయక చవితి ఉత్సవాల్లో డీజేలను వాడితే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఎస్సై ఎస్. లక్ష్మన్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని డీజే నిర్వాహకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ నిబంధనల మేరకు వినాయక చవితి ఉత్సవాలలో డీజేలను నిషేధించినట్లు తెలిపారు. ఎక్కడైనా డీజేలు నిర్వహించినట్లు కనిపించినట్లయితే కఠిన చర్యలతో పాటు డిజెలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. ముందస్తు చర్యల్లో భాగంగా 14మంది డిజె నిర్వాహకులను తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## డీజే ఆపరేటర్ల బైండోవర్ - రామగిరి పోలీస్



రామగిరి,సెప్టెంబర్ 19 మనం న్యూస్ : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గల రామగిరి పోలీస్ స్టేషన్ సంబంధించిన వివిధ గ్రామాల్లో గల డీజే ఆపరేటర్లను పిలిపించి అందరికీ మంగళవారం పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగినది. అంతేకాకుండా వినాయక చవితి నిమజ్జనానికి ఎవరు కూడా డిజే బాక్స్‌లను ఎవరికి పెట్టకుండా ఉండేందుకు ఆరుగురు డిజే ఆపరేటర్లను రామగిరి ఎస్సై కటికే రవిప్రసాద్,రామగిరి మండలం ఎమ్మార్వో ముందు బైండోవర్ చేయడం జరిగింది. ఈ బైండోవర్ నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించితే వారిపై కఠిన చర్యలు తీసుకొనబడతాయని రామగిరి ఎస్సై కటిక రవి ప్రసాద్ తెలిపారు.

## క్రీడా పాఠశాలకు ఎంపిక కావడం అభినందనీయం



సుల్తానాబాద్,సెప్టెంబర్ 19 మనం న్యూస్ : సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబరిచి క్రీడా పాఠశాలకు ఎంపిక కావడంతో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ విద్యార్థులను సన్మానించారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన నాంపల్లి సిద్ధార్థ నాలుగో తరగతి చదువుతుండగా గత నెలలో పెద్దపల్లిలో జరిగిన క్రీడా పాఠశాల ఎంపికలో ప్రతిభ కనబరిచి హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌కి ఎంపిక అయ్యారు. అదేవిధంగా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఎండి మునీబ్ ఏడవ తరగతి చదువుతుండగా వాలీబాల్ అకాడమీ ఎంపికలో చక్కటి ప్రతిభ కనబరిచి సిరిసిల్ల వాలీబాల్ అకాడమీ కి ఎంపిక అయ్యారు. వీరిని స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరగోని రవీందర్ శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధుకర్,సామల హరికృష్ణ,పురం రమణ,సీనియర్ క్రీడాకారులు జిలాని,బొల్లి సత్యం,సిద్ధ తిరుపతి, దొడ్డ దేవేందర్,శ్రీశైలం,స్టూడెంట్స్ పేరెంట్స్ నాంపల్లి శ్రీధర్,మోబిన్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసుల్లో ఇద్దరికి జైలు శిక్ష

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): దొంగతనం కేసులో ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల ప్రథమశ్రేణి న్యాయ మూర్తి హిమబిందు మంగళవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు ఆగస్ట్ 4, 2023న సిరిసిల్లకు చెందిన అన్నల్దాస్ రమేష్ అనే వ్యక్తి ఇనుప సామాను అమ్మగా వచ్చిన 10వేల రూపాయలను ఆటోలో పెట్టి, కిరాణా షాపులోకి వెళ్లి వచ్చేసరికి డబ్బులు చోరీకి గురైంది. దీనిపై బాధితుడు సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. అనంతరం దర్యాప్తు చేపట్టిన పోలీసులు దొంగతనం కేసుకు సంబంధించి కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన సందు సాయికుమార్ ను అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశ పెట్టారు. నేరం రుజువుకావడంతో నిందితుడు సాయికు మార్ కు కోర్టు ఏడాది జైలు శిక్షతో పాటు 200 రూపాయల జరిమాన విధించింది. అలాగే ఎల్లారెడ్డిపేటకు చెందిన పెద్దవెని భాస్కర్ మే 31, 2023న బస్టాండ్ పార్కింగ్ లో పార్క్ చేసిన తన బైక్ దొంగిలించారని ఫిర్యాదుపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు హైదరాబాద్ యూసఫ్ గూడకి చెందిన సద్ద చింటును అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశ పెట్టగా, నిందితుడికి కోర్టు 8 నెలల జైలు శిక్ష విధించింది. ఈ కేసులకు సంబంధించి సీఎంఎస్ ఎస్ఐ లావణ్య శ్రీకాంత్ ఆధ్వర్యంలో సిరిసిల్ల కోర్టు కానిస్టేబుల్ వి.నరేష్, ఎల్లారెడ్డిపేట కోర్టు కానిస్టేబుల్ శంకర్‌లు సాక్షులను ప్రవేశపెట్టగా సిరిసిల్ల ప్రథమశ్రేణి న్యాయమూర్తి హిమబిందు తీర్పు చెప్పినట్లు, సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ ఉపేందర్, ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రమాకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అంగన్వాడి ఉద్యోగుల సమ్మెకు

## బీఎస్పీ నాయకులు మద్దతు



మంథని,సెప్టెంబర్ 19 మనం న్యూస్ : మంథని పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు ఉమ్మడి జిల్లా మహిళ జోనల్ కన్వీనర్ కుమ్మరి సవిత,మంథని నియోజకవర్గ ఇంఛార్జి జనగామ రవికుమార్ మంగళవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్ వాడీ ఉద్యోగులను పర్మనెంట్ చేసి కనీస వేతనం 26వేలు రూ.చెల్లించాలన్నారు. గ్రాట్యూటీ అమలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్,పెన్షన్ పెంపు ఇతర సమస్యలు పరిష్కరించాల న్నారు. ప్రత్యేక తెలంగాణ సాధనలో ప్రముఖ పాత్ర పోషించిన అంగన్‌వాడీ ఉద్యోగుల ఆయాలు నేడు ప్రత్యేక తెలంగాణలో వివిధ సమ స్యలతో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మంథని నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి ఏట సంపత్,నియోజక వర్గ కోశాధికారి పులిపాక బోద్యాలు,కాటారం,రామగిరి బీఎస్పీ సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలు పరామర్శ




మంథని,సెప్టెంబర్ 19 మనం న్యూస్ : మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామానికి చెందిన చేద గట్టయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా జెడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మంగళవారం బిఆర్ఎస్ కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారి కుటుంబసభ్యులకు 8 వేలు రూ.నగదు 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ సురేష్



భీంగల్ సెప్టెంబర్ :19 (మనం న్యూస్ )మండలంలోని బాబాపూర్ గ్రామంలో గత కొన్ని రోజుల నుండి మతి స్థిమితం లేని తిరుగుతున్న వ్యక్తి సోమవారం పంట పొలాల్లో బురద లో పడిఉండగా అక్కడికెళ్ళి వెళ్తున్న కానిస్టేబుల్ సురేష్ చూసి వెంటనే ఎస్ఐ హరి బాబుకు సమాచార ఇవ్వగా వ్యక్తి పరిస్థితి ఎలా ఉందో చూసి వారికి ఎలాంటి సాయం చేయాలో తెలపడంతో వెంటనే ఆ కానిస్టేబుల్ సురేష్ ఆ వ్యక్తిని బయటకు తీసి చికిత్స కోసం హస్పిటల్ కు గ్రామ సర్పంచ్ అతిక్ ఫోన్ చేసి ఆ వ్యక్తికి దగ్గర్లోని ఆసుపత్రికి ఆటో లో పంపించారు. మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ సురేష్‌ను గ్రామస్తులు అభినందించారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

## సుమారు కోటి రూపాయల అంచనా వ్యయంతో జీ+1 భవన నిర్మాణంకు ప్రతిపాదనలు

పెద్దపల్లి,సెప్టెంబర్ 19(మనం ప్రతినిధి) : జిల్లా కేంద్ర గ్రంథాలయ భవన నిర్మాణ స్థలాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. మంగళవారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ నూతన గ్రంథాలయం నిర్మించు స్థలాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నూతన జిల్లాలు ఏర్పడిన తర్వాత పెద్దపల్లి జిల్లాలో జిల్లా కేంద్ర గ్రంథాలయ ఏర్పాటు కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా కేంద్ర గ్రంథాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సుమారు కోటి రూపాయల అంచనా వ్యయంతో జి+1 భవన నిర్మాణం చేయడం జరుగుతుందని,దీనికి సంబంధించి ప్రణాళికాబద్ధంగా ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ సంబంధింత అధికారులకు సూచిం చారు. అనంతరం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడ విద్యార్థులతో ముచ్చటించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. అకౌంట్స్ అండ్ టాక్సేషన్ గ్రూప్ విద్యార్థులకు అకౌంట్స్ టాక్సేషన్ పాఠ్యాంశాలపై



కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియేట్ జిల్లా అధికారిని కల్పన,ఈఈ పంచాయతీ రాజ్ గిరీష్‌బాబు,డిఈ శంకరయ్య, ఏఈ రాజు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ వృత్తి శిక్షణ కోర్సుల శిక్షకుల ఎంపిక



రామగిరి,సెప్టెంబర్ 19 మనం న్యూస్ : రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకరరావు ఆదేశాల మేరకు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించనున్న వివిధ వృత్తి శిక్షణ కోర్సుల శిక్షకుల ఎంపిక కోసం మంగళవారము ఏరియా జిఎం కార్యాలయంలో ఎస్.ఓ.టు.ఎం జి.రఘుపతి,ఇతర కమిటీ సభ్యులు ఏజియం (ఫైనాన్స్) పి.శ్రీనివాసులు, డిజిఎం(ఐఈ) కే.చంద్రశేఖర్,పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్‌రెడ్డి,కోఆర్డినే టింగ్ ఆఫీసర్ గుర్రం శ్రీహరి ముఖాముఖిలు (ఇంటర్వ్యూలు) నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఓటు జిఎం మాట్లాడుతూ ఈ ముఖాముఖిలలో ఆర్జీ-3 ఏరియా ఉద్యోగుల మహిళా కుటుంబ సభ్యులు మరియు పరిసర ప్రాంతాల మహిళలు 23 మంది హాజరయ్యారని,అందులో నుండి అనుభవం,నైపుణ్యం,అర్హతల ఆధారంగా శిక్షకులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

## అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి



మంథని,సెప్టెంబర్ 19 మనం న్యూస్ : మంథని మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు గత కొన్ని రోజుల నుండి అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు మంగళవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యగులను పర్మినెంట్ చేయాలనీ, కనీస వేతనం రూ.26 వేలు జీతం ఇవ్వాలని,పెన్షన్,ఈఎస్ఐ ఉద్యోగులుగా భద్రత సౌకర్యం కల్పించాలన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అంగన్వాడీ ఉద్యోగులకు సముచిత స్థానం కల్పిస్తాం అని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,జిల్లా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మోతే గ్రామం యువకులు



భీంగల్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) వేల్పూర్ మండలం మోతే గ్రామానికి చెందిన 40 మంది యువకులు ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టితోనే యువతకు, నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టినీ ముత్యాల సునీల్ కుమార్‌ను గెలిపించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వారు తెలిపారు.ముత్యాల సునీల్ కుమార్ గారు వారికి ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దైడి.సురేష్, బేజ్జోరా మాజీ సర్పంచ్ మూడెడ్ల అశోక్, మహిపల్, జుబైర్, నవీద్ భాయ్ పాల్గొన్నారు.

## క్షత్రియ మహిళ ఉపాధ్యాయులకు సన్మానం

### క్షత్రియ మహిళా మండలి ఆధ్వర్యంలో



ఆర్మూర్, సెప్టెంబర్ 19: (మనం న్యూస్) ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ మహిళా మండలి ఆధ్వర్యంలో క్షత్రియ కులస్తులైన మహిళా ఉపాధ్యాయులకు మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్, కౌన్సిలర్ సంగీత ఖాందేశ్ లు పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ మినీ ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షత్రియ కులానికి చెందిన బాదాం శ్యామల, షికారి కమల, పడాల్ మమత, లక్ష్మీ బాయి, చందు వనిత, చౌల్ సంగీత, బచ్చేవాల్ గీత, అల్జాపూర్ రేణు, గటడి స్వాతి, పవార్ అంబికా, రంజిత, బొచ్కర్ లత లను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పండిత్ వినీత, సంగీత ఖాందేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదన్నారు. అనేకమంది విద్యార్థులకు విద్యాదానం చేస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు అభినందనీయులన్నారు. రాబోయే రోజుల్లో మహిళా మండలి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలోకౌన్సిలర్ అల్జాపూర్ రేవతి, సభ్యులు డీజే సులోచన, హజారి అనసూయ, అల్జాపూర్ రాజ సులోచన, సాత్ పుతె మంజుల, డీజే యశోద, బారడ్ రమాదేవి, జెస్సు లలిత, బొచ్కర్ వీణ, వైద్య కవిత, బొచ్కర్ సునీత, బాదం సునంద, బారడ్ సింధు, సంతని స్వప్న, పోహార్ రజిని, బాదం రజిని, అల్జాపూర్ చంద్రకళ, శాంతి, వడ్డ సుధా, పడాల్ మంజుల, దోండి లలిత తదితరులు పాల్గొన్నారు.



## గైర్హాజరు కాకుండా విధులు నిర్వహించండి

### ఏపిఏ జిఎం కె.వెంటేశ్వర్లు



రామగిరి,సెప్టెంబర్ 19 మనం న్యూస్ : తరచూ గైర్హాజరు కాకుండా విధులకు హాజరుకావాలని ఏపిఏ జిఎం కె.వెంకటేశ్వర్లు అన్నారు. ఏఎల్‌పి గనిలో సూపర్వైజర్లుగా విధులు నిర్వహిస్తు తరచు గైరు హాజరవుతూ ఈ సంవత్సరము హాజర్లు తక్కువ చేసిన వారిని మంగళవారం జిఎం కార్యాలయం నందు ఏపిఏ జిఎం కె.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భముగా జిఎం మాట్లాడుతూ తరచు గైర్హాజరు కాకుండా విధులకు హాజరుకావాలని,సక్రమంగా విధులు నిర్వహిస్తూ మీరు,మీ కుటుంబంతో పాటు సంస్థ అభివృద్ధి కూడా తోడ్పడాలని,ఇక ముందు గైర్హాజరు కాకుండా విధులకు హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం డి.బైద్య,ప్రాజెక్ట్ అధికారి కే.నాగేశ్వర్‌రావు,పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్‌రెడ్డి,డివైపి ఎం హరీష్,సీనియర్ పర్సనల్ అధికారులు మతిన్ హుస్సేన్,రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

### ఎమ్మార్పీస్ మంథని నియోజక వర్గ ఇన్చార్జ్ మంథని చందు



మంథని,సెప్టెంబర్ 19 మనం న్యూస్ : మంథణి పట్టణంలో చేపట్టిన 9 వ రోజు రిలే నిరాహార దిక్షలో మంగళవారం మంథని చందు మాట్లాడుతూ ఈ పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని వారు కోరారు.ప్రతిపక్ష పార్టీలు ప్రధానమంత్రికి లేఖలు రాసి తమ చిత్త శుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మండల కన్వీనర్ పొట్ల రమేష్,మంథని మండల అధికార ప్రతినిధి మంథని లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు విద్యను చేరువ చేసిన
# గొప్ప నాయకులు కెసిఆర్



## స్పీకర్ పోచారం

కామారెడ్డి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్)ః సామాన్యులకు కార్పొరేట్ తరహా విద్యను చేరువ చేసిన గొప్ప నాయకుడు కెసిఆర్ అని రాష్ట్ర శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆర్థిక స్థోమత ఉన్నవారు తమ పిల్లలను కార్పొరేట్ స్కూళ్ళలో చదివించుకుంటున్నారని,పేద పిల్లలకు కూడా నాణ్యమైన విద్య అందించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ గురుకులాలను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. మంగళవారం బాన్సువాడ గ్రామీణ మండలం కోనాపూర్-హన్మాజీపేట వద్ద నూతనంగా మంజూరైన ప్రభుత్వ గిరిజన బాలికల గురుకుల పాఠశాలను 12 కోట్లతో నిర్మించే భవనానికి,నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో రూ. 5 కోట్లతో నూతనంగా నిర్మించే అదనపు వసతి గృహ భవనానికి గిరిజన సంక్షేమం, స్త్రీ , శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ల తో కలిసి శంకు స్థాపన చేశారు. అంతకుముందు దుర్కి లో తాత్కాలికంగా ప్రైవేట్ భవనంలో ఏర్పాటు చేసిన గురుకుల బాలికల పాఠశాల-జూనియర్ కళాశాల తరగతులను ప్రారంభించారు. ఈసందర్భంగా స్పీకర్ పోచారం మాట్లాడుతూ 2014 కు ముందు రాష్ట్రంలో ఎస్సి,ఎస్టీ,బిసి,మైనారిటీ లకు సంబంధిచి 230 గురుకులాలు ఉంటే ఇప్పుడు 1008 గురుకులాలు ఏర్పాటు చేశామని,ఇందులో సుమారు 7 లక్షల మంది విద్యార్థిని,విద్యార్థులు చదువుకుంటున్నారని, ఒక్కో విద్యార్థిపై లక్ష 25 వేల చొప్పున ఏటా రాష్ట్ర ప్రభుత్వం 9 వేల కోట్లు ఖర్చు చేస్తున్నదని అన్నారు. గతంలో రాష్ట్రంలో 2,850 మెడికల్ సీట్లు ఉంటే నేడు జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటుతో 10,000 సీట్లకు పెరిగాయని, ఇందులో తెలంగాణా వాసులకే 85 శాతం సీట్లు కేటాయించబడ్డాయని, విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి ర్యాంకులు సాధించి మెడిసిన్, నర్సింగ్, ఇంజనీరింగ్ సీట్లు సాధించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలన్నారు.ఈ సందర్భంగా గురుకుల పాఠశాల నిర్మాణానికి ఐదు ఎకరాల భూమిని ఇచ్చిన రైతులకు ధన్యవాదాలు. తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం లోపల భవన నిర్మాణం గావించి భవన నిర్మణానం పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారు. ఒక్కో తరగతిలో 80 మంది విద్యార్థుల చొప్పున ప్రవేశం కల్పిస్తున్నామని, ఇందులో గిరిజనులకు 64 సీట్లు, ఎస్సీలకు 10, బిసిలకు 4, ఓసిలకు 2 చొప్పున సీట్లు ఉంటాయని అర్హులు ప్రవేశం పొందవలసినదిగా ఆయన సూచించారు. గురుకులాలలో చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వ పిల్లలని,వారి భాద్యత మేము తీసుకుంటామని అన్నారు. తాండాలను గ్రామ పంచాయతీలు చేస్తామని గతంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది,కానీ చేయలేదు.కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారే గిరిజనుల కలను నిజం చేశారు. బాన్సువాడ నియోజకవర్గంలో బంజారాలు మొదటి నుంచి తనతోనే ఉన్నారని, బాన్సువాడ నియోజకవర్గంలో 11,000 డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరైతే గిరిజనులకు 2,570 ఇళ్ళు ఇచ్చినట్లు, ఇంకా అవసరమైన వారికి ఇస్తానని అన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ తమ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో పెన్షన్లు ఇవ్వడం లేదు, రైతులకు పథకాలు ఇవ్వడం లేదు కానీ ఇక్కడ ఇస్తామని అంటున్నారు విజ్ఞులైన ప్రజలు గమనించాలని సూచించారు. గిరిజన సంక్షేమం, స్త్రీ , శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ సామాన్యులకు విద్య చేరువ చేసిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. గతంలో గురుకులాల్లో సరైన సౌకర్యాలు లేవని, తెలంగాణా వచ్చాక అన్ని సౌకర్యాలు,హంగులతో గురుకులాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య అందిస్తున్నామని అన్నారు. ప్రైవేటు, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న ఎస్టీ విద్యార్థులకు హాస్టళ్ల నిర్వహణ కోసం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 50కి పైగా శాశ్వత భవనాలను నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. సివిల్స్ పరీక్షలు రాయాలనుకునే ఎస్టీ విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి రెసిడెన్షియల్ ఐఏఎస్ స్టడీ సెంటర్ ఏర్పాటుచేసిందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్సిటీల్లో గిరిజన బాలబాలికలకు విడివిడిగా హాస్టల్ సౌకర్యం కల్పించేందుకు 140 కోట్లు విడుదల చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.ఎస్టీ విద్యార్థుల కోసం హాస్టళ్లు నిర్మించేందుకు 20 కోట్ల చొప్పున నిధులు అందజేస్తున్నారు. గిరిజనుల బిడ్డల జీవితాలను సామాజికంగా, ఆర్థికంగా ఎదిగేలా చేసేందుకు విద్య ఒక్కటే సరైన మార్గమని తెలంగాణ ప్రభుత్వం గట్టిగా నమ్ముతుందని, ఆ దిశగా గురుకులాలు ఏర్పాటు చేస్తున్నదని అన్నారు. గత ప్రభుత్వాలు వ్యవసాయానికి పగటి పూట 6 గంటల కరెంటు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో అర్థరాత్రి కరెంటు ఇవ్వడంతో ఎంతో మంది రైతులు తెలు కాటు పాము కాటుతో ప్రాణాలు పోగట్టుకున్నారని అన్నారు. నేడు 24 గం.ల ఉచిత కరెంటు, రైతు మద్దతు ధర, రైతు బంధు, రైతు బీమా అందిస్తున్నామన్నారు. దేశంలో 80శాతం ఉన్న రైతులను బీజేపీ, కాంగ్రెస్ ఏనాడు పట్టించుకోలేదు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయగ లరా అని ప్రశ్నించారు. మార్గమధ్యంలో వెంకటాపూర్ సేవాలాల్ మందిరంలో సభాపతి, మంత్రి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి,రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు డి అంజిరెడ్డి, ఆర్డీఓ భుజంగరావు, స్థానిక నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, బంజారా నాయకులు, విద్యార్థులు, అధ్యాపకులు.తదితరులు పాల్గొన్నారు.



మనం
నిజామాబాద్
కామారెడ్డి

### ఇంటింటా తిరుగుతూ

## కాంగ్రెస్ పార్టీ ప్రచారం



ఆర్మూర్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): ఆదివారం విజయబెరి సభలో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు పథకాలకు సంబంధించిన కాంగ్రెస్ గ్యారంటీ కార్డులను పట్టణంలోని రాజారాం నగర్ కాలనీలో సిడబ్ల్యుసి మెంబర్, బీహార్ శాసనమండలి ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్సీ మదన్మోహన్ జా ఆవిష్కరించారు. అనంతరం రాజారాం నగర్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారంటీ కార్డులను పంపిణీ చేస్తూ వివరించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు తహెర్ బిన్ హుందాన్ , పీసీసీ మాజీ అధికార ప్రతినిధి మార చంద్ర మోహన్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి,సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గోర్త రాజేందర్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి,పిసిసి ప్రచార కమిటీ మెంబర్ కోల వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్ ,సత్యనారాయణ మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ హబిబ్ ఫ్లోర్ లీడర్ మహిమూద్ అలి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు కాళ్లగడ్డ శ్రీకాంత్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వేణురాజ్ నాయకులు అఖిల్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
## చిత్రపటానికి పాలాభిషేకం

### జాగృతి జిల్లా కన్వీనర్ అవంతి



నిజామాబాద్ సెప్టెంబర్ 19 (మనం న్యూస్): నిజామాబాద్ భారత్ జాగృతి అధ్వర్యంలో ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయం వద్ద కవిత చిత్రపటానికి మహిళా నేతలు, జాగృతి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.మొదట కేసీఆర్ కమాన్ నుండి క్యాంపు కార్యాలయం వరకు భారీ ర్యాలీ గా తరలి వచ్చి పాలభిశేకం చేశారు. ఎమ్మెల్సీ కవిత పోరాట ఫలితంగానే పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని వారు హర్షం వ్యక్తం చేశారు.మహిళల హక్కుల కోసం గళం వినిపించడంలో ఎమ్మెల్సీ కవిత ఎప్పుడు ముందు ఉంటారని చెప్పారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా విశేషంగా కృషి చేస్తున్న కవిత కి ధన్యవాదాలు తెలిపారు. కవిత పోరాట స్ఫూర్తితో దేశవ్యాప్తంగా ఎంతో మంది మహిళల ప్రజా ప్రతినిదులు ముందుకు వచ్చి బిల్లుకు మద్దతు తెలిపారని గుర్తు చేశారు. ఇది యావత్ మహిళా లోకం విజయంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు అపర్ణ ,సుమన రెడ్డి,విశాలిని రెడ్డి,భారత జాగృతి జిల్లా అధ్యక్షులు అవంతి రావు,నరాల సుధాకర్ ,లక్ష్మి నారాయణ , యువ నాయకులు చిన్ను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.